**CENTRAL BOARD OF SECONDARY EDUCATION**

**CLASS XII (2024 – 2025)**

**TELUGU TELANGANA (189)**

**BLUE PRINT**

**TEXT BOOK - SHUBHODAYAM**

సమయం: 3 గంటలు మార్కులు: 80

| వ. సం. | బోధనాంశం | ప్రశ్నల సంఖ్య | మార్కుల విభజన | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| 1 | అపరిచిత గద్యాంశం (బహుళైచ్చిక ప్రశ్నలు) | 2(ఒకదానికి జవాబు రాయాలి) | 5X1=5 | 5 |
| 2 | a. పరిచిత పద్యం<br>b. పరిచిత గద్యం<br>(బహుళైచ్చిక ప్రశ్నలు) | 2(రెండింటికి జవాబు రాయాలి) | 5X1=5<br>5X1=5 | 10 |
| 3 | వ్యాకరణం(బహుళైచ్చిక ప్రశ్నలు)<br>a. అలంకారాలు<br>b. ఛందస్సు | 7 (ఐదింటికి జవాబు రాయాలి)<br>7 (ఐదింటికి జవాబు రాయాలి) | 5X1=5<br>5X1=5 | 10 |
| 4 | a. ప్రతిపదార్థాలు | 2(ఒకదానికి జవాబు రాయాలి) | 1X6=6 | 6 |
| | ప్రశ్నలు: పద్య భాగం<br>b. విపుల సమాధాన ప్రశ్నలు(పద్య భాగం)<br>c. లఘు సమాధాన(పద్య భాగం)<br>ప్రశ్నలు: గద్య భాగం<br>a. విపుల సమాధాన ప్రశ్నలు(గద్య భాగం)<br>b. లఘు సమాధాన(గద్య భాగం)<br>c. విపుల సమాధాన ప్రశ్నలు(ఉపవాచకం) | 2(ఒకదానికి జవాబు రాయాలి)<br>5(మూడింటికి జవాబులు రాయాలి)<br>5(రెండింటికి జవాబులు రాయాలి)<br>4(మూడింటికి జవాబులు రాయాలి)<br>2(ఒకదానికి జవాబు రాయాలి) | 1X5=5<br>3X1=3<br>2X5=10<br>3X1=3<br>1X6=6 | 27 |
| 5 | సాహిత్య చరిత్ర :<br>విపుల సమాధాన ప్రశ్నలు | 4 (రెండింటికి జవాబులు రాయాలి) | 2X5=10 | 10 |
| 6 | a. సంభాషణలు<br>b. అనువాదం | 2(ఒకదానికి జవాబు రాయాలి)<br>1(ఒకదానికి జవాబు రాయాలి) | 1X6=6<br>1X6=6 | 12 |

**CENTRAL BOARD OF SECONDARY EDUCATION**

**CLASS XII (2024 – 2025)**

**TELUGU TELANGANA (189)**

**SAMPLE QUESTION PAPER**

**TEXT BOOK - SHUBHODAYAM**

**Time : 3 hours** **Marks : 80**

**General instructions (సాధారణ సూచనలు) :-**

1. This question paper consists of five sections with 60 questions, out of which 40 questions to be answered. The maximum marks are 80 and the time allotted is 3 hours. ఈ ప్రశ్న పత్రం నందు 5 భాగములు కలవు. మొత్తం 60 ప్రశ్నలు ఉంటాయి. 40 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. మొత్తం 80 మార్కులు. మూడు గంటల సమయం.

2. Section A consists two unseen passages. Choose any one of them and answer the MCQs. Also there are one seen poem and one seen passage. Read both and answer the MCQs. మొదటి భాగము (PART-A) నందు ముందుగా రెండు అపరిచిత గద్యములు ఉంటాయి. అందులో నుండి ఒకదానిని ఎంచుకొని సమాధానములు రాయాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలు. ఈ భాగములోనే రెండవ అంశముగా ఒక పరిచిత పద్యము, ఒక పరిచిత పద్యము ఇవ్వబడుతుంది. రెండింటికి సమాధానములు రాయాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలు.

3. Section B consists of grammar questions (MCQ type). Answer them according to the instructions given. (PART-B) వ్యాకరణ (అలంకార, ఛందస్సు) ప్రశ్నలు ఉంటాయి. బహుళైచ్ఛిక ప్రశ్నలు.

4. Section C consists of long answer and short answer type questions from Poetry, Prose and Supplementary of Main Course Book. (PART-C) ప్రధాన వాచకానికి సంబంధించినది. ఇందులో పద్య, గద్య, ఉపవాచకము అను మూడు విభాగాల ప్రశ్నలు ఉంటాయి. ఇవి వ్యాస రూప, ఏకవాక్య రూప ప్రశ్నలుగా ఉంటాయి.

5.Section D consists of long answer questions from literature. భాగము (PART-D) నందు సాహిత్య చరిత్రకు సంబంధించిన వ్యాస ప్రశ్నలు ఉంటాయి.

6. Section E consists of creative writing skills which include questions on dialogue writing and translation. ఐదవ భాగము (PART-E) నందు సృజనాత్మక రచనకు సంబంధించిన సంభాషణా రచనా మరియు అనువాదానికి సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి.

## భాగం - ఎ Part - A

## (అపరిచిత గద్యాంశముల విభాగం)

1. ఈ విభాగంలో ఇవ్వబడిన రెండు గద్యాంశములలో ఒకదానిని ఎంచుకొని సరియైన జవాబులు రాయాలి.

   5 × 1 = 5

తెలంగాణ ప్రాంతంలో జరిగిన ప్రజా ఉద్యమాలు, రైతాంగ పోరాటాలు, సామాజిక, ఆర్థిక అణచివేతలు ఇక్కడి సాహితీవేత్తల రచనల మీద తీవ్ర ప్రభావం చూపాయి. ఇలాంటి నేపథ్యం నుండి కవిగా ఎదిగి, కథా రచయితగా మారిన బోయ జంగయ్య అంబేద్కర్ లాగే బాల్యంలో తరగతి గది బయట ఉండి చదువుకున్నారు. జంగయ్య ఆయన రచనల్లో ఆవేదన, కసి, ఆవేశం కనిపిస్తుంటాయి. చీకటి చరిత్రలో పడి కనిపించని ఎందరో జంగు సాహిత్యంలో పాత్రలుగా మనకు కనబడతారు. అందుకే జంగయ్యను "తెలంగాణ రావిశాస్త్రి" అని పురాణం సుబ్రహ్మణ్య శర్మ పిలుచుకునేవారు. 1975లో జంగయ్య రాసిన 'అమ్మా కుంటోణ్ణి' అనే కవిత సంచలనం సృష్టించింది. 'అరటి ఆవేదన' లో అరటి చెట్టును ఓ మనిషిగా తల్లిగా భావించి దాని ఆత్మఘోషను ప్రతీకాత్మకంగా చెప్పారు. తన కథల్లో, నవలల్లో తెలంగాణ భాషను పాత్రలకు మాత్రమే వాడి, వాటిని ఉదాత్తంగా మలిచారు. వందలాది కథలు, మూడు నవలలు రాశారు. వారి నవలల్లో పాఠకాదరణ పొందిన 'జాతర' అనే నవలను 1995 లో మైసూరు విశ్వవిద్యాలయం తమ బి.ఈడి విద్యార్థులకు ఉపవాచకంగా ప్రవేశపెట్టింది. 'ఎచ్చరిక' కథా సంపుటానికి శ్రీశ్రీ స్మారక స్వర్ణపతకం లభించింది. తెలుగు విశ్వవిద్యాలయం 2003 లో గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. ఎలాంటి ముద్ర లేకుండా స్వతంత్రంగా, స్వేచ్ఛగా రచనలు చేసి నిలిచిన రచయిత అతడు. 2016 మే 7న నిష్క్రమించిన జంగయ్య జీవితం మీద సమగ్ర రచన రావాలి. సాహిత్యంలో ఆయన స్థానం విస్పష్టంగా ఖరారు కావాల్సి ఉంది.

**ప్రశ్నలు:**

I. అంబేద్కర్ బాల్యంలో ఎక్కడ ఉండి చదువుకున్నారు?

A) ఇంటిలో ఉండి B) ఊరి బయట ఉండి

C) తరగతి గది బయట ఉండి D) గురుకులంలో ఉండి

II. బోయ జంగయ్య గారి రచనలలో ఎటువంటి భావాలు కనిపిస్తాయి ?

A) ఆనందం, సంతోషం B) ఆవేదన, కసి, ఆవేశం

C) కరుణ, విచారం D) ఆగ్రహం, కోపం, దయ

III. పురాణం సుబ్రహ్మణ్యశర్మ జంగయ్యను ఏమని పిలిచేవారు?

A) తెలంగాణ పితామహ B) తెలంగాణ శ్రీశ్రీ

C) తెలంగాణ రామశాస్త్రి D) తెలంగాణ రావిశాస్త్రి

IV. 'ఎచ్చరిక' కథా సంపుటానికి ఏ పురస్కారం లభించింది ?

A) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు B) శ్రీశ్రీ స్మారక స్వర్ణపతకం

C) దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు D) పైవన్నీ

V. తన నవలల్లోని పాత్రల్లో జంగయ్య గారు ఏ భాషను వాడేవారు ?

A) హిందీ భాష

B) తెలంగాణ భాష

C) రాయలసీమ భాష

D) కోస్తాంధ్ర భాష

**( లేదా )**

మానవ జీవితం దైవం ఇచ్చిన వరం. సృష్టి లో అనేక జీవరాశులకు లేని ఎన్నో ప్రత్యేకతలు, లక్షణాలు మనిషికి ఉండటమే అందుకు కారణం. అలాంటి మానవ జీవితంలో ఎదురయ్యే ప్రతి దశ, ఘట్టం కీలకమైనవే. వాటిని మానవుడు ధర్మబద్ధంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. బాల్యం, కౌమారం, యౌవనం, వార్ధక్యం, అనేవి మానవ జీవితం లో వివిధ దశలు. వివేకవంతులు ప్రతి దశలలోని సంఘటనలను తగిన విధంగా మలచుకొని ధర్మబద్దంగా గడుపుతూ జీవితాన్ని సార్థకం చేసుకుంటారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడే నారదుడి ద్వారా ఎన్నో నేర్చుకున్న ప్రహ్లాదుడు పుట్టుకతోనే విష్ణు భక్తుడిగా ఈ భూమి మీదకు వచ్చాడు. భక్తికి మించిన మార్గం మరొకటి లేదని చాటాడు. నిరూపించాడు. అవతార పురుషుడైన శ్రీరాముడు బాల్యంలో చందమామ కోసం ఏడవడం దాన్ని అద్దంలో చూసి మురిసిపోవడం, చిన్ని కృష్ణుడు గోపాలకుల మధ్య గడిపిన బాల్యం, చేసిన అల్లరి చేష్టలు మన పిల్లలకు మురిపెంగా చెప్పుకుంటాం. అట్లాంటి తిరిగిరాని బాల్యాన్ని తల్లిదండ్రుల ఆలంబనతో వారి సంరక్షణలో ఆనందంగా గడపాలి. కౌమారం జీవితంలో కీలకమైంది. గురువుల పర్యవేక్షణలో విద్యలను కష్టపడి ఇష్టంగా నేర్చుకోవాలి. ఆ దశలో నేర్చుకున్న విషయాలు, గడిపిన తీరు బట్టి వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కౌమారం లో దుర్యోదనుడికి భీముడిపై కలిగిన అసూయతో విషయ ప్రయోగం చేసి అతన్ని హతమార్చాలని చేసిన ప్రయత్నమే కురుక్షేత్ర యుద్ధానికి దారితీసింది. అర్జునుడికి విద్యపై ఉన్న శ్రద్ధ, గురువులపై ఉన్న భక్తి, కష్టపడే తత్వం కురుక్షేత్రం లో అజేయుడిగా నిలబెట్టాయి. యౌవనంలో తగిన భాగస్వామిని ఎంచుకొని సంసార జీవితాన్ని గడుపుతూ, ప్రకృతి ఆనందించే విధంగా సత్సంతానాన్ని ప్రపంచానికి అందించాలి. తన కుటుంబం గురించి మాత్రమే కాకుండా సమాజం, తోటివారు. ప్రకృతి లాంటి అనేక విషయాలకు మేలు, సేవ చేసే అవకాశం ఉన్నది. గృహస్థాశ్రమం ఒక్కటే. అందుకే ఆ దశను మోక్షమార్గానికి పునాదిగా మలచుకోవాలి.

<u>**ప్రశ్నలు:**</u>

VI. గృహస్థాశ్రమం లో దేనికి అవకాశం వుంది?

A) సంతోషానికి

B) భక్తికి

C) సేవకు

D) సంరక్షణకు

VII. ధుర్యోధనుడికి ఎవరిపై అసూయ కల్గింది?

A) భీముడు

B) శ్రీకృష్ణుడు

C) శ్రీరాముడు

D) ప్రహ్లాదుడు

VIII. గృహస్థుడు ఎవరిని ప్రపంచానికి అందించాలి?

A) సౌభాగ్యాన్ని

B) ఆస్తులను

C) సత్సంతానాన్ని

D) మోక్షమార్గాన్ని

IX.  దైవమిచ్చిన వరం

A) గృహస్థు జీవితం    B) బాల్య జీవితం

C) కౌమార జీవితం    D) మానవ జీవితం

X.  కురుక్షేత్రంలో అర్జునుడు అజేయుడుగా నిలబడడానికి కారణం

A) గురుభక్తి    B) విద్య పై శ్రద్ధ

C) కష్టపడే తత్వం    D) పైవన్నీ

**( పరిచిత పద్య మరియు గద్యాంశ విభాగము )**

**2.** a) ఇందులో ముందుగా పద్యభాగం నుండి పద్యాంశము ఉంటుంది పద్యమును చదివి, సరైన సమాధానాలను రాయాలి. 5 × 1 = 5

కోకిలా ! ఓ కోకిలా
నీకు ఇల్లు లేదు, వాకిలి లేదు:
బరువు బాధ్యతలసలే లేవు
నాలాగా బస్సు కోసం
-ఎదురు చూడాల్సినపని అంతకంటే లేదు.
'ఆకులలములు' మేసుకొంటూ,
హాయిగా ఆడుకొంటూ పాడుకొంటూ,
ఆకాశంలో విహరించేరాగాల దొరసానివి
'చార్ మినార్' కొమ్ము మీద వాలుతావు
"నౌబత్ పహాడ్" బొమ్ము మీద కాలూనుతావు
మత విద్వేషాలు రక్తం చిందేచోట
సరిగమల రాగరక్తిమలార బోస్తావు

<u>ప్రశ్నలు:</u>

I.  కోకిల దేని కోసం ఎదురు చూడదు?

A) బస్సు    B) చార్ మినార్

C) నౌబత్ పహాడ్    D) అన్నీ తప్పు

II.  కోకిల దేని పై వాలుతుంది?

A) బస్సు    B) నౌబత్ పహాడ్

C) చార్ మినార్    D) అన్నీ తప్పు

III. ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?

A) కవి పాఠకునితో
B) కవి కోకిలతో
C) కవి మరొక కవితో
D) కవి తన ఊహాలతో

IV. కోకిల దేనిపై కాలూనుతుంది?

A) బస్సు
B) చార్మినార్
C) నౌబత్ పహాడ్
D) అన్ని తప్పు

V. ఈ పద్యం యొక్క పాఠ్యాంశం రచించిన కవి ఎవరు?

A) తిక్కన
B) మోతుకూరి
C) సిద్ధప్ప
D) కనపర్తి రామచంద్రాచార్యులు

b) ఈ క్రింది పరిచిత గద్యము చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి. 5 X 1=5

సుందర హృదయాలే సృజనాత్మకతా నిలయాలు. సృజనాత్మకత సుందర హృదయాల నుండి ప్రభవిస్తుంది. అది దేశంలో ఎక్కడినుండైనా, ఏ మూలనుండైనా తలెత్త గలదు. అది ఒక జాలరి ఓడ నుండి, లేదా రైతు గుడిసె నుండి, లేదా గొల్ల పల్లె నుండి, లేదా పశువుల కొట్టం నుండి, లేదా తరగతి గదుల నుండి, లేబరేటరీల నుండి, పారిశ్రామిక వాడల నుండి, లేదా పరిశోధనా నిలయాల నుండి ప్రారంభం కాగలదు. సృజనాత్మకతకు చాలా పార్శ్వాలున్నాయి. అవి నూతన ఆవిష్కరణలు కావచ్చు. నవీన ప్రయోగాలు కావచ్చు. లేదా ఉన్న వాటినే కొత్తగా తెలుసుకోవడం కావచ్చు. ఉన్నత భావాలను తిరిగి అనువర్తింప చేయటం ద్వారా గానీ, జతపరచడం ద్వారా గానీ, లేదా మార్చడం ద్వారా గానీ కొత్త విషయాలు కనుక్కోగలిగే సామర్థ్యం, సంభావించగలిగే సామర్థ్యాలను మనం సృజనాత్మకత అంటున్నాం. సృజనాత్మకత ఒక వైఖరి. అది కొత్తదనాన్ని, మార్పుని అంగీకరించగలగడం. భావాలలోనూ, సంభావ్యతలతోనూ క్రీడించగలిగే మనఃస్థితి జీవన దృక్పథంలో సారళ్యం, మంగళ ప్రదమైన ప్రతిదాన్నీ ఆనందిస్తూనే దాన్ని మరింత మంగళ తరం చేయగలిగే అవకాశాలకోసం వెతుకులాడటం. సృజనాత్మకత అంటే కష్టించి పనిచేయటం. మన భావాల్ని, మనకు లభ్యమవుతున్న పరిష్కారాల్నీ క్రమేపీ మార్చుకుంటూ, మరింత పదును పెట్టుకుంటూ నెమ్మదిగా పురోగమించగలగటం. సృజనాత్మకత ముఖ్యలక్షణం ఇది దేన్నైనా అందరూ చూస్తున్నట్లే చూడటం. కాని ఆ చూస్తున్నదాని గురించి తక్కిన వారి కంటే భిన్నంగా ఆలోచించటం. మానవుడి మేధ అతడికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం. మన జీవితం ఒడిదుడుకులకైనా లోనుకానివ్వండి, ఆలోచించడం మన అత్యంత విలువైన ఆస్తి అని మనం గుర్తించాలి. ఆలోచించడమే ప్రగతి ఆలోచించ లేకపోవటం వ్యక్తుల్ని సంస్థల్నీ దేశాన్ని తొలచి వేస్తుంది. ఆలోచించడం కార్యాలకు దారితీస్తుంది. క్రియాశీలం కాని ఆలోచన నిష్ప్రయోజనం, నిరర్థకం, కార్యశీల విజ్ఞానం సౌభాగ్యాన్ని కొని తెస్తుంది.

**ప్రశ్నలు:**

I. సుందర హృదయాల నుండి ఏమి ప్రభవిస్తుంది?

A) అభ్యసనం B) ఆలోచన

C) సృజనాత్మకత D) ఏవియూ కాదు.

II. సృజనాత్మకత అనేది -

A) కొత్త దానాన్ని అంగీకరించడం B) కొత్తదనాన్ని అంగీకరించకపోవడం

C) పైవన్నియు D) పైవేవీ కాదు

III. మన అత్యంత విలువైన ఆస్తి ఏది?

A) కొత్తదనాన్ని అంగీకరించడం B) కొత్తదనాన్ని అంగీకరించకపోవడం

C) ఆలోచించడం D) పైవన్నియు సరియైనవి

IV. ఏది సౌభాగ్యం కొని తెస్తుంది?

A) క్రియాశీలం కాని ఆలోచన B) కార్యశీల విజ్ఞానం

C) ఆలోచించడం D) పైవన్నియు సరియైనవి

V. ఈ గద్యం ఏ పాఠ్య భాగం లోనిది?

A) మిత్రలాభం B) తెలంగాణ సాహితీ వికాసం

C) గోల్కొండ మధుర స్మృతులు D) సృజన శీలత

**భాగం – బి PART-B**

**(వ్యాకరణ విభాగం )**

**3. a)** అలంకారం :-

ఈ క్రింది అలంకార సంబంధిత ప్రశ్నలు చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి. ఇందులో మొత్తం ఏడు ప్రశ్నలు ఉంటాయి. అయిదు ప్రశ్నలకు జవాబులు రాయాలి.

5 × 1 = 5

I. సంగీతం అమృతం వలె మధురంగా ఉన్నది - అన్న వాక్యం నందు గల అలంకారం ఏమిటి ?

A) ఉపమా B) రూపక

C) అతిశయోక్తి D) అర్థాంతరన్యాస

II. మా పాఠశాల భవనము ఆకాశాన్ని అంటుతున్నది - అన్న వాక్యము నందు గల అలంకారం ఏది?

A) ఉత్ప్రేక్ష B) శ్లేష

C) అతిశయోక్తి D) అర్థాంతరన్యాస

III. సమాన ధర్మం అనగానేమి ?

A) వర్ణించదలచిన విషయము

B) పోల్చడానికే ఎంచుకున్న విషయము

C) ఉపమేయంలోనూ ఉపమానంలోనూ సమానంగా ఉన్న లక్షణము లేక ధర్మము

D) ఉపమానమునకు ఉపమేయమునకు ఉన్న పోలికను తెలుపుతూ అన్వయము కుదిర్చే పదము.

IV. ఉపమేయము అనగానేమి ?

A) వర్ణింపబడు వస్తువు

B) పోలిక కోసం తీసుకున్న ప్రసిద్ధ వస్తువు

C) సామ్యాన్ని, పోలికను తెలుపు పదాలు

D) ఉపమేయంలోనూ ఉపమానంలోనూ సమానంగా ఉన్న లక్షణము లేక ధర్మము

V. ఉన్న దాని కన్నా ఎక్కువ చేసి చెప్పే అలంకారమేది ?

A) ఉపమా B) శ్లేష

C) అతిశయోక్తి D) అర్థాంతరన్యాస

VI. "శ్రీరాముడు ఒక బాణముతో ఏడు మద్ది చెట్లను పడగొట్టెను. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా!" - ఈ వాక్యం నందు విశేషాన్ని తెలపండి.

A) శ్రీరాముడు ఒక బాణము తో ఏడు మద్ది చెట్లను పడగొట్టెను.

B) మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా

C) రెండు వాక్యములలో విశేషం ఉంది

D) రెండు వాక్యములలో విశేషం లేదు

VII. శ్లేషాలంకార లక్షణాన్ని తెలపండి.

A) అనేక అర్థాలకు ఆశ్రయమైంది శ్లేషాలంకారం.

B) ధర్మ సమయాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం శ్లేషా

C) ఉపమాన ఉపమేయాలకు సాదృశ్యం చెప్పడం శ్లేష

D) అన్నీ సరి అయినవి

b) ఛందస్సు : 5 × 1 = 5

ఈ క్రింది ఛందస్సుకు సంబంధించిన ప్రశ్నలు చదివి అర్థం చేసుకుని దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులు రాయండి. ఇందులో మొత్తం ఏడు ప్రశ్నలు ఉంటాయి **ఐదు ప్రశ్నలకు జవాబులు** రాయాలి.

( సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్ )

I. పై పద్యపాదము నందు గణములేవి?

A) మ స జ స త త గ B) హ భ భ హ న

C) స భ ర న మ య వ D) హ న న ర న గ

II. పై పద్య పాదము ఏ ఛందస్సు లక్షణాన్ని కలిగి ఉన్నది?

A) మత్తేభం B) శార్దూలం

C) తేటగీతి D) ఆటవెలది

III. పై పద్యపాదము నందు యతి స్థానం ఎన్నో అక్షరం లో కలదు?

A) 10వ అక్షరం B) 13వ అక్షరం

C) 14వ అక్షరం D) 11వ అక్షరం

IV. సీస పద్యంలో ప్రతి పాదంలో ఎన్ని గణాలు ఉంటాయి?

A) 4 B) 8

C) 6 D) 12

V. మూడు సూర్య గణాలు రెండు ఇంద్రగణాలు ఐదు సూర్య గణాలు కలిగిన పద్య లక్షణం ఏమిటి?

A) తేటగీతి B) ఆటవెలది

C) సీస పద్యము D) శార్దూలం

VI. తేటగీతిలో గణాలు తెలపండి?

A) ప్రతిపాదంలో గ భ జ స న ల అను గణములు ఉంటాయి.

B) ప్రతి పాదానికి ఒక సూర్య గణము రెండు ఇంద్రగణాలు రెండు సూర్య గణాలు ఉంటాయి.

C) ప్రతిపాదంలో న జ భ జ జ జ ర అను గణాలు ఉంటాయి

D) అన్ని సమాధానములు సరి అయినవి.

VII. ఆటవెలదిలో ప్రాస ఎన్నో అక్షరం ?

A) 10వ అక్షరం B) 12వ అక్షరం

C) ప్రాస ఉండదు D) అన్ని సరి అయినవి

## భాగం - సి PART - C

## ( ప్రధాన వాచకం )

4. **A. పద్యభాగం**

a) కింద ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. 1× 6 =6

భరతకులంబు ధర్మమును బాడియు సత్యము బొత్తు బేంపునుం
గరుణయు గల్గి యుండు ననగా నుతి గన్నది; యందు సద్గుణో
త్తరులరు నీవు నీ యను గు దమ్ముడు నీ ; తనయుల్ యశోధురం
ధర శుభ శీలు; రీ సుచరిత క్రమ మిప్పుడు దప్పనేటికిన్!

(లేదా)

సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁ బాఱినదైన యవస్థ దక్కు లె
వ్వార లుపేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని
స్తారక మయ్యు సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడున్.'

b) ఈ కింద ఇవ్వబడిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వంద పదాలలో సరియైన జవాబును రాయండి. 1 × 5 = 5

I. "భగీరథ ప్రయత్నం" పాఠ్య భాగ సారాంశం రాయండి ?

II. గంగా ప్రవాహం ఎలా కొనసాగిందో తెలపండి

c) కింద ఇవ్వబడిన అయిదు ప్రశ్నల నుండి మూడింటికి ఒకే వాక్యంలో సమాధానములను రాయండి. 3 × 1 = 3

I. కనపర్తికి ఉన్న బిరుదు ఏమిటి ?

II. కోకిల ఎలాంటి ఉత్తేజాన్ని ఇస్తుంది?

III. ప్రతిభకు ఏది ఉండదు?

IV. ధవళ పారావతమంటే ఏమిటి?

V. కోకిలకు వేదిక ఏది?

**B. గద్యభాగం**

a) కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నల నుండి రెండింటికి వంద పదాలలో సమాధానములను రాయండి. 2 × 5 = 10

I. కాకి మృగాన్ని రక్షించిన విధమును తెలియచేయండి ?

II. తెలంగాణ తెలుగు భాషాభివృద్ధి వెనకబడడానికి గల కారణాలు వివరించండి.

III. కొమర్రాజు లక్ష్మణరావు సాహిత్య సేవను తెలుపండి ?

IV. సృజనాత్మకత గురించి రచయిత అభిప్రాయం తెలుపండి.

V. పత్రికా రంగానికి సురవరం ప్రతాపరెడ్డి గారు అందించిన సేవలను వివరించండి.

b) కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నల నుండి మూడు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలను రాయండి. 3 × 1 = 3

I. ఎ.పి.జె. అబ్దుల్ కలాం పూర్తి పేరు ఏమిటి ?

II. సృజనాత్మకత దేనికి దారి తీస్తుంది ?

III. 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తక రచయిత ఎవరు ?

IV. 'సృజనాత్మకత.' ఎక్కడి నుండి ప్రభవిస్తుంది ?

C) ఉపవాచకం- యాత్రా రచన-కింద ఇవ్వబడిన రెండు ప్రశ్నల నుండి ఒకదానికి నూట ఇరవై పదాలలో సమాధానమును రాయండి. 1 × 6 = 6

I. ముద్దు రామకృష్ణయ్య గారి ప్రథమ విదేశీయాత్ర సన్నాహాలు వివరించండి ?

II. రచయిత డబ్బు సమస్య ఎలా తీరింది ?

## భాగం - డి PART - D

### ( సాహిత్య చరిత్ర )

5. కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నలనుండి రెండింటికి నూరు పదాలలో సమాధానమును రాయండి. 2 × 5 = 10

I. దాశరథి కవితా శైలిని వివరించండి.

II. 'అల్లసాని వారి అల్లిక జిగిబిగి' – ఈ వాక్యాన్ని సమర్థించండి.

III. శ్రీ శ్రీ మహా ప్రస్థానం గురించి రాయండి.

IV. 'దూర్జటి కాళహస్తీశ్వరమహాత్మ్యయం' గురించి విశదీకరించండి.

## భాగం - ఇ PART - E

### ( సృజనాత్మక రచన )

6. A) కింది వానిలో ఏదేని ఒక దానికి సంభాషణ రాయండి. 1 × 6 = 6

I. పత్రికా విలేఖరితో కళాశాల ఉత్సవం గురించి ఫోన్ లో వివరించే సంభాషణ.

( కళాశాల వార్షికోత్సవం - కలం, కాగితం, - ముఖ్య అతిథి ఉపన్యాసం - ఉత్తేజకరం - బహుమతులు - పాటలు - నృత్యాలు.)

(లేదా)

II. ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాషణ.

( ఆదాయ పత్రం - దరఖాస్తు - జతపరచు - తహాశీల్దార్ - ఉపకార వేతనం )

B) అనువదించండి :- 1 × 6 = 6

Alluri seetharamaraju was Born on July 4, 1897, into a humble middle-class family in a small village near the Coastal city of Visakhapatnam, Rama Raju was strongly influenced by patriotic discourse quite early in his life. When a friend gave him a handful of badges with King George's picture on it, the 13-year-old Raju threw all but one. He pinned it up on his shirt and would say: "To wear them is to flaunt our servitude. But I pinned it on my shirt near my heart to remind all of you that a foreign ruler is crushing our lives."

His contribution to the freedom struggle and welfare of Adivasis. Following the death of his father, his schooling got disrupted and he went on a pilgrimage and toured the Western, North-Western, North and North-eastern India during his teens. The social-economic conditions in the country under the British regime, particularly in the tribal areas, deeply moved him. During these journeys, he met revolutionaries in Chittagong (now in Bangladesh).

Rama Raju made up his mind to build a movement against the British. He made Adivasi areas in the Eastern Ghats (the forest area along the Visakhapatnam and Godavari district) his home and decided to work for the Adivasis, who were living in abject poverty and being fleeced by police, forest and revenue officials, in "Manyam' (forest area). He started working amongst them and helped them by educating them and providing medical help, using the vast knowledge he gained from his extensive travels. He decided to make this area the hub for his fight against the British.

******